క్లుప్తంగా

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం తగదు



రాయదుర్గం ప్రభుత్వాస్పత్రి వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థి, కమ్యూనిస్టు నాయకులు

రాయదుర్గంటౌన్: ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ఫిట్‌నెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం తగదని ఐక్య విద్యార్థి సంఘాలు, కమ్యూనిస్ట్ నాయకులు ధ్వజమెత్తారు. పట్టణంలోని ఏపీ ఆర్ స్కూల్ బస్సు గుమ్మఘట్ట మండలం గోనబావి వద్ద బోల్తా పడి ఆరుగురు విద్యార్థులు గాయపడిన ఘటనపై నిరసన తెలియజేశారు. ఆదివారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో బాధితులను పరామర్శించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొ్రటేష్, సీపీఐ, సీపీఎం నాయకులు నాగార్జున, మల్లికార్జున మాట్లాడారు. నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న స్కూల్ బస్సులు ఏమాత్రం ఫిట్‌నెస్ లేదన్నారు. విద్యాధికారులు మామూళ్ల మత్తులో ప్రైవేటు స్కూళ్లకు ఒత్తాసు పలుకుతున్నట్లు విమర్శించారు.

ఫేక్ కాల్స్ నమ్మొద్దు



మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్

కళ్యాణదుర్గం: పట్టణంలో వివిధ పన్నులు చెల్లించాలని రెండు రోజులుగా వస్తున్న ఫేక్ కాల్స్‌ను ప్రజలు ఎవరూ నమ్మొద్దని మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ తెలియజేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో రెండు రోజులుగా 6305270329 నంబర్ నుంచి వ్యాపార దుకాణాల యజమానులు, పన్ను బకాయిదారులకు తాను మున్సిపల్ కమిషనర్‌ను పన్ను చెల్లించండి అంటూ ఫోన్ కాల్స్ వస్తున్నట్లు తమకు ఫిర్యాదు అందినట్లు తెలిపారు. ఇలాంటి ఫోన్ కాల్స్ పట్టణ ప్రజలు ఎవరూ నమ్మకూడదన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చెల్లించాల్సిన ఇంటి, కొళాయి పన్ను, ట్రేడ్ లైసెన్సులతో పాటు ఇతర పన్ను అన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. నగదు రూపంలో ఎక్కడా ఎవరూ తీసుకోరన్నారు.

లారీ ఢీకొని విద్యార్థినికి గాయాలు

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్ది వద్ద ఆదివారం విద్యార్థులు రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొట్టింది. వివరాలు.. అనంతపురం నుంచి కర్ణాటకకు సిమెంట్ లోడ్‌తో వెళ్తున్న లారీ ఒంటిమిద్ది వద్ద అదే గ్రామానికి చెందిన విద్యార్థులు సౌజన్య, ప్రదీప్తి టీవీఎస్ ఎక్సెల్‌లో వెళ్తూ రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో సౌజన్య గాయపడింది. స్థానికులు ఆమెను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్సకోసం అనంతపురం తరలించారు. పట్టణ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు దరాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకు పలకలు వితరణ

కంబదూరు: ములకనూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయుడు విజయ్‌కుమార్ పలకలు అందించారు. ఆదివారం యూటీఎఫ్ జిల్లా కన్వీనర్ చిత్తప్ప ఆధ్వర్యంలో పలకలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం పరమేశ్వరప్ప, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'దుర్గం' వాసికి సేవారత్న అవార్డు



సత్కారం అందుకుంటున్న వెంకటరమణ

రాయదుర్గంటౌన్: ఇండియన్ యాక్ట్ అవేర్నెస్ వలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాయదుర్గానికి చెందిన వెంకటరమణబాబుకు సేవా రత్న ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు సురేష్‌బాబు చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు వెంకటరమణబాబు తెలిపారు.

పేకాటరాయళ్ల అరెస్ట్

కణేకల్లు: అంబాపురం శివారులో 12 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ నాగమధు ఆదివారం తెలిపారు. దాడిలో కాడెప్ప, హరిజన రామాంజి, లింగన్న, సురేష్, హనుమంతుతోపాటు మరో ఏడుగురి నుంచి రూ.23,830 నగదు స్వాధీనం చేసుకున్నారు.

ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలి

వజ్రకరూరు: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విరూపాక్షి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై నిరసన ర్యాలీ చేశారు. మెయిన్ బజార్‌లో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి విరూపాక్షి మాట్లాడారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విరూపాక్షి, సీఐటీయూ నాయకులు చంద్రశేఖర్, సుధాకర్, ఓబుళపతి, నారాయణ స్వామి పాల్గొన్నారు.



రాయదుర్గంలో జెండాకు వందనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వైఎస్సార్‌సీపీ నాయకులను సన్మానిస్తున్న సమన్వయకర్త తలారి రంగయ్య తదితరులు



రాయదుర్గం మున్సిపల్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న చైర్‌పర్సన్ శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి



బెళుగుప్ప తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న అధికారులు



బ్రహ్మసముద్రం తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

మురిసిన మువ్వన్నెల జెండా



జెండా వందనం చేస్తున్న అనంతపురం సివిల్ జడ్జి సుజన్ కుమార్



రాయదుర్గం కోర్టులో జాతీయ జెండా ఎగురవేస్తున్న న్యాయమూర్తి రమ్య



ఉరవకొండ: గాంధీజీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న మెజిస్ట్రేట్ దుర్గా కళ్యాణి



రాయదుర్గం జామియా అన్వారుల్ ఉలుమ్ మదరసాలో గణతంత్ర వేడుకలు



వజ్రకరూరు ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రమావత్‌దేవి తదితరులు



జెండా వందనం చేస్తున్న ఆర్డీఓ వసంతబాబు

రాయదుర్గం /కళ్యాణదుర్గం /ఉరవకొండ సాక్షి బృందం: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోనిఅన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఆదివారం నిర్వహించారు. 76వ గణతంత్ర వేడుకల్లో భాగంగా వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఉరవకొండ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో మెజిస్ట్రేట్ దుర్గా కళ్యాణి జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ మహబూబ్ బాషా, జామియా తాసిరియా మదరసాలో చారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ బాబా ఆవిష్కరించారు. సర్పంచ్ లలితమ్మ, ఈఓ గౌస్ సాహెబ్ పాల్గొన్నారు.

ఉరవకొండ: ఉరవకొండలోని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర వేడుకలు జరిపారు. ఎంపీపీ నారాయణ రెడ్డి, జిల్లా నాయకులు బసవరాజు, లత్తవరం గోవింద్, ఓబన్న, ఎర్రిస్వామి రెడ్డి, జోగి వెంకటేష్, రాయల్ మల్లి, చిన్న బీమా, అంజి, ప్రకాష్, ఆసిఫ్, మీరాంబాషా, మన్సూరు సాబ్, శర్మాస్, ఆంజనేయులు, ఈశ్వర్, బీమా పాల్గొన్నారు.

- కూడేరు మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఆదివారం జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీడీఓ కుళ్లాయి స్వామి, ఎంపీపీ నారాయణరెడ్డి, డీటీ సూర్యప్రతాప్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.
- బ్రహ్మసముద్రంమండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు.తహసీల్దార్ సుమతి, ఎంపీపీ కంభం చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐ నరేంద్రకుమార్, డాక్టర్ రాజేష్ కుమార్ జెండా ఆవిష్కరించారు.
- శెట్టూరు మండల వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ మంజునాథ, ఎంపీపీ భర్త సోమనాథరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురాంరావు, తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి, ఎస్ఐ రాంభూపాల్, డాక్టర్ తరుణ సాయి, ఎంఈఓ శ్రీధర్, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, రెవెన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బంది, వైద్య సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.
- గుమ్మఘట్ట మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు ఆదివారం నిర్వహించారు.తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ రామకృష్ణ, ఎస్ఐ ఈశ్వరయ్య, ప్రిన్సిపాల్ శ్రీదేవి, కేజీబీవీ ప్రిన్సిపాల్ షబానాబేగం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

కణేకల్లు: కణేకల్లులో ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీడీఓ పీడీ శ్రీనివాసులు, జెడ్పీటీసీ డి.పద్మావతి, ఎంపీపీ లీలావతి, హెచ్చెల్సీ డీఈఈ మద్దిలేటి, ఎక్సైజ్ సీఐ ఉమాబాయి, ఎస్ఐ నాగమధు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

కుందుర్పి మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఆదివారం గణతంత్ర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ శంకర్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఎంఈఓ తిప్పేస్వామి తదితరులు జెండాలను ఎగురవేశారు. రాధాస్వామి పాఠశాల విద్యార్థులు 200 మీటర్ల జెండాతో ర్యాలీ చేశారు.

కంబదూరు: మండల వ్యాప్తంగా ఆదివారం గణతంత్ర వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ బాలకిషన్, ఈఓపీఆర్డీ గూడెన్న, సీఐ సునీల్‌కుమార్, ఎస్ఐ ప్రవీణ్, సర్పంచు పద్మావతమ్మ, డాక్టర్ ఆసియా ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

రాయదుర్గం మదరసాల్లో...

రాయదుర్గంటౌన్: రాయదుర్గంలోని బళ్లారి రోడ్డులోని జామియా అన్వారుల్‌ఉలుమ్ మదరసాలో గణతంత్ర వేడుకలు ఆదివారం నిర్వహించారు. కణేకల్లు రోడ్డులోని మహమ్మదీయ అరబిక్ కళాశాలలో వేడుకలను జరిపారు. కళాశాల కరస్పాండెంట్ సయ్యద్ అమీర్ హమ్జ, ప్రిన్సిపాల్ షేక్ అష్రఫ్ ఫైజీ, మదరసా కమిటీ సభ్యులు, విద్యార్థులు, ముస్లింమత పెద్దలు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లోనూ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ విజయప్రసాద్, ఎంపీపీ పద్మ, డీటీ శ్యామ్, ఈఓపీఆర్‌డీ దాస్, వీఆర్వోలు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

రాయదుర్గంటౌన్: జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయ సేవా అధికార సంస్థ చైర్ పర్సన్, జూనియర్ సివిల్ జడ్జ్ రమ్య ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర వేడుకలు జరిగాయి. తొలుత జాతీయ జెండాను జడ్జి రమ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోయేషన్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

వజ్రకరూరు మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు ఆదివారం నిర్వహించారు. వెంకటాంపల్లిలో సర్పంచు భూమా కమలారెడ్డి, సర్పంచు కురుబ లక్ష్మయ్య, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ రమావత్‌దేవి, తహసీల్దార్ నయాజ్‌అహమ్మద్, ఎస్ఐ నాగస్వామి, ఏఓ మధుకర్, ట్రాన్స్‌కో ఏఈ షెక్షావలి, సర్పంచు మోనాలిసా, సర్పంచు మల్లెల జగదీష్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు.

కళ్యాణదుర్గం రూరల్: కళ్యాణదుర్గంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర వేడుకలు మాజీ ఎంపీ తలారి రంగయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఇటీవల వైఎస్సార్‌సీపీ అనుబంధ శాఖల అధ్యక్షులను రంగయ్య సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు రేవన్న, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి సత్తి, మున్సిపాల్ చైర్మన్ రాజ్‌కుమార్, ఎంపీపీ మారుతమ్మ, వైస్ ఎంపీపీ కాంతమ్మ, మండల జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రఘునాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు, లక్ష్మన్న, పరమేశ్వరప్ప, మారుతి, అర్చన, బోయ తిప్పేస్వామి, అనుబంధ విభాగాల అధ్యక్షులు పాతలింగ, చరణ్, షేక్షా, లాయర్ రామాంజనేయులు, నాయకులు గొళ్ల సూరి, సుధీర్, బిక్కి హరి, కిరీటి, మల్లాపురం మల్లి, బోరంపల్లి రామిరెడ్డి పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి

రాయదుర్గంటౌన్: రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాల్సి అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయదుర్గంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, సచివాలయాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. చైర్‌పర్సన్ శిల్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌని ఉపేంద్ర రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు శ్రీనివాస యాదవ్, వలిబాషా, కౌన్సిలర్లు, అధికారులు, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జ్‌లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ గ్రామానా గణతంత్ర దినోత్సవం

బెళుగుప్ప: మండలంలోని గ్రామ గ్రామానా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. తహసీల్దార్ షర్మిళ, సర్పంచ్ సాలిబాయి, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఎంపీపీ పెద్దన్న, ఎంఈఓలు మల్లారెడ్డి, హరికృష్ణ, ఎస్ఐ శివ, ఏఓ పృథ్వీసాగర్, శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, సన్‌రైజస్ పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు.



కుందుర్పి రెవెన్యూ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు

వాడవాడలా గణతంత్ర వేడుకలు

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గంలోని రెవెన్యూ డివిజినల్ కార్యాలయంలో ఆర్డీఓ వసంతబాబు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో అనంతపురం సివిల్ జడ్జి సుజిన్ కుమార్, డీఎస్పీ రవిబాబు, తహసీల్దార్ భాస్కర్, ఎంపీపీ మారుతమ్మ, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, ఎంపీడీఓ రామచంద్ర, ఎంఈఓలు విజయకుమారి, బాబు, సీఐ యువరాజు, ఏడీఏ యల్లప్ప, కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ చెంద్రాయుడు, ప్రభుత్వ ఆసుపత్రి, హౌసింగ్, ఫారెస్ట్, సెరికల్చర్, ఉద్యానవన శాఖ, వెటర్నరీ, ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ తదితర శాఖల్లో అధికారులు ఆదివారం జెండా ఎగురవేశారు.



కణేకల్లులో జెండా ఎగురవేస్తున్న దృశ్యం



గుమ్మఘట్ట పోలీస్ స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న ఎస్ఐ ఈశ్వరయ్య



కంబదూరు పంచాయతీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం

రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి పాలన

- వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని, చైర్‌పర్సన్ శిల్ప

రాయదుర్గం: రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి పాలన సాగుతోందని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పొరాళ్ల శిల్ప ధ్వజమెత్తారు. గత వైఎస్సార్‌సీపీ పాలనలో ఐదేళ్లు రాజ్యాం స్ఫూర్తికి కట్టుబడి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంక్షేమంలోనేకాదు..పాలనలోనూ సగభాగం పంచి రాజ్యాంగ విలువలు పరిరక్షించారన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి నివాసం వద్ద బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వలీబాషా, కౌన్సిలర్లు శ్రీనివాస రెడ్డి, పైతోట సంజీవ, పొరాళ్ల గోవింద రాజులు, గౌని లావణ్య, శ్రీలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు మేకల శ్రీనివాసులు, పొరాళ్ల శివ, బషీర్, నిజామ్ తదితరులు పాల్గొన్నారు.



కూడేరు ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీజీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ నారాయణరెడ్డి



ఉరవకొండ: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ నేతలు



ఉరవకొండ: మదరసాలో జెండా ఎగురవేసిన ముస్లిం మహిళలు



శెట్టూరులో జెండావందనం చేస్తున్న జెడ్పీటీసీ మంజునాథ, అధికారులు



బొమ్మనహాళ్ తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు

ఉత్తమ సేవలకు పురస్కారాలు

ఉరవకొండ/కూడేరు/బొమ్మనహాళ్/బ్రహ్మసముద్రం : అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు గాను పలువురు అధికారులు జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ చేతులమీదుగా అవార్డులు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు.



జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న బ్రహ్మసముద్రం ఎంపీడీఓ నందకిశోర్



బొమ్మనహాళ్ తహసీల్దార్ మునివేలు



ఉరవకొండ సీడీపీఓ శ్రీదేవి



బొమ్మనహాళ్ ఎస్ఐ నబీ రసూల్



బ్రహ్మసముద్రం టీఏ పండరీష్



బ్రహ్మసముద్రం ఆర్ఐ నాగిరెడ్డి



కూడేరు పీఆర్ ఏఈ రమణయ్య



ఉరవకొండ 'జైకిసాన్' వ్యవస్థాపకులు

చిత్తశుద్ధి ఉంటే రాజీనామా చేయాలి

బ్రహ్మసముద్రం : వైస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుపై గెలిచిన జెడ్పీటీసీ ప్రభావతి తన పదవికి రాజీనామా చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోనాపురం గంగాధరప్ప కోరారు. ఆదివారం మండలంలోని కోనాపురంలోని తన నివాసంలో పార్టీ జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి కరణం రాహుల్, మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఫ్యాన్ గుర్తుపై గెలిచిన పద్మావతి చిత్తశుద్ధి ఉంటే పార్టీకే కాదు.. జెడ్పీటీసీ పదవికి కూడా రాజీనామా చేసి, మళ్లీ టీడీపీ బీఫారంతో పోటీ చేయాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ హయాంలోనే అభివృద్ధి...

టీడీపీ నాయకులు పదే పదే వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని అసత్యాలు చెప్పడం సరికాదని నాయకులు అన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలో మండల వ్యాప్తంగా 14 గ్రామ సచివాలయాలు, ఆర్బీకే, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణాలకు దాదాపు రూ.14 కోట్లు మంజూరయ్యాయన్నారు. అప్పటి ఎంపీ హోదాలో తలారి రంగయ్య చొరవతో యాటకల్లు – కన్నేపల్లికి దాదాపు రూ.13 కోట్లతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కన్నేపల్లి – భూపసముద్రం బ్రిడ్జ్ నిర్మాణానికి రూ. 30 కోట్లు నిధులు విడుదలయ్యాయన్నారు. అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి, ప్రతి గడపకూ పథకాలు వర్తింపజేశారన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కానీ నేడు కూటమి ప్రభుత్వంలో టీడీపీ నాయకుల దృష్టిలో అభివృద్ధి అంటే కాంట్రాక్టర్లు బాగుపడటం తప్ప..ప్రజలకు ఒరిగిందేమీలేదన్నారు. పలువురు టీడీపీ నాయకులు స్థాయిని మరిచి వైఎస్సార్‌సీపీపైన బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అలాంటివి మానుకొని ప్రజా సంక్షేమం కోసం, బీటీపీకి నీరందించేందుకు కృషి చేయాలని హితవు పలికారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహదేవప్ప, మాజీ రైతు సంఘం అధ్యక్షుడు గోపాలరెడ్డి, మాజీ ఎంపీటీసీలు లోకేష్, తిరుపాల్ రెడ్డి, తాలూకా అంగన్‌వాడీ యూనియన్ లీడర్ సునీత, మండల యూత్ కన్వీనర్ రాము, మాజీ డీలర్ల సంఘం అధ్యక్షుడు ఎర్రిస్వామి, నజీర్ , మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శెట్టిగారి మంజునాథ, గంగాధర, బాధ పల్లప్ప, తిమ్మారెడ్డి, మహేష్‌స్వామి, గోవిందు, హనుమంత, మంజు, జానీ, నటరాజ్, నరసింహ, పాతలింగ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను తెరిపించండి

కూడేరు: మూసేసిన వాటర్ ప్లాంట్‌ను తెరిపించి తాగునీరు అందించాలని బ్రాహ్మణపల్లి గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. గొటుకూరు పంచాయతీలో బ్రాహ్మణపల్లిలో సుమారు 100 కుటుంబాలకు పైగా జీవనం సాగిస్తున్నారు. గ్రామంలో లభించే నీటిలో ఫ్లోరైడ్ అధికంగా ఉంది. ఏడాది క్రితం పంచాయతీ తరపున వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. బిందె నీరు రూ.5, క్యాన్ నీరు రూ.7 వసూలు చేసేవారు. ప్లాంట్‌కు ప్రత్యేక విద్యుత్ మీటర్ తీసుకోకుండా మోటార్‌కు ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగించేవారు. పంచాయతీ తరపున ప్లాంట్ నడపాలని గ్రామస్తులు కోరారు.